వ్యంగ్యకథ

పరకాయ ప్రవేశం

రచన: శ్రీ పి. యస్. ఆర్.

అనలు వర్కునూ, ఎక్స్ట్రా వర్కునూ తయారంతో పూర్తి చేసుకొని, ఓ నిమిషం తీరిక చూసుకొని, కుర్చీలో కూలబడితే, మనసులో తీర్చవలసిన అప్పులూ, కళ్ళముందు కాంపోజిషన్‌లో దిద్దవలసిన తప్పులూ! ధనానికీ, ధర్మానికీ జరిగే సంఘర్షణలో స్వార్థానికీ, పరమార్థానికీ మధ్య పడ్డ మనుష్యుడూ సాయంత్రానికి యిట్లా చేరుతున్నాను. స్నానం చేసి బట్టలు మార్చుతున్నాను, రెండు మెతుకులు నంజి నవాబు మంచంమీద పరుండు వాళ్ళగానే ప్రాణంకాస్తా మనుషులో మునిగింది.

నిద్రలో ఓకల. కలలో ఓపాట 'కలనిజ మాయెగా' ఓ పద్యం 'కనికల్ల నిజము తెలిసిన...' కాదులేమోత. ఇంతకూ నాది, ఇది వగలా రాత్రా? నరకమా స్వర్గమా? అంతా అయోమయంగా వుంది. అదొక పట్టణంలాగా వుంది. ఆ పట్టణం నాకు ఓపెద్ద మూగోళంలాగా కనిపిస్తున్నది. నేను గగారిన్‌లాగా దాని చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నాను. దారన హిత స్థితిలో వున్న నాకు వగలూ రాత్రీ రెండూ కన్పిస్తున్నాయి. ఆ మూగోళంలో అనేక వింతలూ, విడ్డూరాలూ...!

ఆ పట్టణంలో నత్రికలు అమ్ముతున్నారు. పాలు అమ్ముతున్నారు. అత్యం పాలు త్రాగితే ఆకర్షణచేస్తుందని ఆ పాలల్లో నీళ్ళ కలుపుతున్నారు. అంతా విషం చెరితే కత అడ్డంకుమగుతుందని అబద్ధాలు చెపుతున్నారు. పాలు ధారలో కల్తీవున్నప్పుడు సంధధారలో లేకపోతే యేమిజాగుంటుందని అందులో రాతిపొడి కలుపుతున్నారు. కనుపు రాళ్ళ పోలినా మార్కులోస్తాయని కాసీలు కొనుతున్నారుకొందరు. ఉద్యోగంరాకపోయినా నర్సు ఫికెట్ వస్తుందని ఊరికేకథనుపుకుంటున్నారు కొందరు. ఎవరి పనిమీద వారు చేస్తూనేవున్నారు విద్యాలయంలో రాళ్ళు కడుపుతున్నారు. సిమెంటులో పాళ్ళు కలుపుతున్నారు. చింతపండులో గింజలు కలుపుతున్నారు. కనుపుంచిలో ఇటాలీ పిండి కలుపుతున్నారు. ఓపెపు రేడియోలో శంకరశాస్త్రి, పంకర మొక్కజొన్న అంటున్నారు. ఈ పంకరం పంటలో సేగాదు పంటలో కూడా కన్పిస్తున్నది. అంతా పంకరమయం పోతున్నట్లుగా వుంది. కాలం మారుతున్నది. మనుషులు మారుతున్నారు. నయనులు మారుతున్నాయి. సొగసులు మారుతున్నాయి. దొంగలెక్కలు ప్రాస్తున్నారు షావుకారుడు. దొంగ డైరీలు వ్రాస్తున్నారు అధికారులు. దొరలు దొంగ అవుతున్నారు. దొంగలు దొరలవుతున్నారు. ఉప్పు యెడ పై పోతున్నది. మిరువు ఉప్పుంటపోతున్నది. సామాన్యులకి అంతా కరువు పోతున్నది. ఓటరు ఇండ్లవుతున్నాయి. ఇండ్లు ఓటరవుతున్నాయి. ఓడిపోయినవాళ్ళు గెలుస్తున్నారు, గెలిచిన వాళ్ళు ఓడిపోతున్నారు. ఉన్నవాళ్ళ ఉట్టిమీదుగా స్వర్గానికే యెగురుతున్నారు. ఉన్నవాడూ ఉన్నవాడికే పెడుతున్నాడు. లేనివాడూ ఉన్నవాడికే పెడుతున్నాడు. కలాళ్ళందరూ కొంటికోణే కైలాసానికి వెళ్ళాలని చూస్తున్నారు.

నేనుమాత్రం కొంటితో రాలేకపోయాను. ఊరికైలాసానికి. నా ఆత్మ ఒక్కటే విహరిస్తూ వచ్చింది. యీ గాంధీవాళ్ళు విలాసానికి, ఆ సిమెంటు బెంచీమీద పడివున్న కొంటిలో దూరింది నా ఆత్మ. అందులోని ఆత్మ యెక్కడో వుద్యోగం పెతుక్కొనడానికి వెళ్ళిపోయింది. అందుచేత నా ఆత్మ పరకాయ ప్రవేశం చేసింది. ఇప్పుడు నేను రావునూకాను. ఉద్యోగిని కాదు. ఇప్పుడు నేను అబద్ధయ్యను విద్యోగిని. నా పేరే అబద్ధయ్యగాని అబద్ధనునేది కలలోకూడా అడి యెరుగను. మా అమ్మా నాన్నా బాగా పేదవాళ్ళు. పున్న కొంపా గోడూ అమ్మి యావట్టణంలోనే నన్ను చదివించారు. అమ్మా నాన్నా మా వూళ్ళోనే ఒక పోరంబోకు దూసుకొని, అందులో ఓ పూరి గుడిసె వేసుకుని వుంటున్నారు, కరణం గారు పెదరించిన వ్యవసాయ భూములు మా యిచ్చి కృషి చేస్తున్నారు. మా వూళ్ళో వెంరయితే యెరిక్షను వచ్చినప్పుడు వారిద్దరి ఓట్లూ వస్తే రెండువందల రూపాయలిస్తామన్నారు' మా అమ్మానాన్నా ఓట్లు అమ్మకోవడానికి యిష్టపడలేదు. తమను వచ్చినవారికి ఓట్లు వేశారు. వేసినవాళ్ళు ఓడిపోయారు. గెలిచినవాళ్ళు గెలిచేశారు. వాళ్ళు అ పల్లెటూళ్ళోనే వస్తుంతో కాలం గడుపుతున్నారు. అశలన్నీ నామీదే పెట్టుకొని వున్నారు. నేను వుద్యోగంకోసం ఈ పట్టణంలో తిరుగుతున్నాను.

ఉద్యోగం పురుషలక్షణం అనుకుంటే అది స్త్రీ లక్షణం కూడానని తేలిపోయింది. ఆడవాళ్ళు మగవాళ్లు అందరూ ఉద్యోగాల కోసం యెగబడుతున్నారు. అంటే యీ రోజుల్లో ఉద్యోగం దొరకడం సామాన్యమా? ఉద్యోగానికి వరిపోయే వర్డ్‌పికెట్ వుండిగాని రికమండేషనేదీ? లంచం యివ్వడానికి డబ్బేదీ? పల్లెటూరుకూ పట్టణానికీ అమరి గొడ్డంలాగా తిరుగుతూ వచ్చాను. తిరిగి తిరిగి కాళ్ళు అరిగిపోయాయి. ఉద్యోగం మాత్రం దొరకలేదు. పైగా ఉన్నవాళ్ళనే ఉద్వ్ చేస్తున్నారు కొన్నిచోట్ల. బాగా డబ్బు ముట్టజెప్పినవాళ్ళను పోస్టు చేస్తున్నారు కొన్నిచోట్ల. నా క్లాస్‌మేటు పానకాలు యెనిమిది వందలిచ్చి పెంపరరీగావుద్యోగం సంపాదించుకున్నాడు. సర్వతాలు పంచాయతీ సమితి ప్రెసిడెంటుగారికి బంధువై వుద్యోగం తెచ్చుకున్నాడు. కామేశ్వరరావు క్రైస్తవ మతం పుచ్చుకొని మిడ్ స్కూల్లో చేరాడు. కామేశ్వరరావు కులం మార్చుకొని 'కుమార్' అని పెట్టుకున్నాడు. అతను నలభై శాతం మార్కులంటే యం. బి. బి. యస్. సీటు తెచ్చుకున్నాడు. పందాలు ప్రోగుచేసుకొని మెడిసిన్ చదువుకుంటున్నాడు. నేను బ్రతకలేక బతివంతులయినా అవుదామనుకుంటే అదికూడా దొరకడంలేదు. ముక్కుంటి షెడ్యూల్ కాస్టవాడు కావడంచేత అతనికి వుద్యోగం దొరికింది. ఇప్పుడు నేను కులానికి హార్వర్డ్, ధనానికి దాక్ వర్డ్, గుణానికి అక్ వర్డ్!!

నా తల్లిదండ్రులు పడుతున్న బాధ చూడలేకపోతున్నాను. నేను పుట్టివుండకపోతే వాళ్ళకు వృద్ధాప్యపు పెన్షనయినా యిచ్చేవాళ్ళేమో! నేను వుండటంచేత వాళ్ళకు అ పెన్షన్ కూడా రాదు. వాళ్ళు దాకిరీ నేను మనే స్థితిలో గూడా లేరు. పొలం లేదు. స్థలంలేదు ఓపిక వున్నంతవరకు రెక్కలు ముక్కలు చేసుకొని సంసారాన్ని యీదుకుంటూ వచ్చారు. నన్ను చదివించారు. నేను వుద్యోగం చూసుకొని వారిని సుఖపెడతానని ఆశించారు. ఇప్పుడు మంచానబడ్డారు. కాళ్ళవాత నామీద పడింది. నాకా ఉద్యోగం దొరకలేదు. ఓట్లయివ్వలేదని అవూళ్ళో యీ అమ్మకూ నాన్నకూ అన్నంకాదుగదా, ఉన్నుకూడా పుట్టనివ్వడం లేదు.

మా అమ్మా నాన్నా నీకు నిజాయితీతో బ్రతికినవాళ్ళు. నన్నుకూడా అలాగే పెంచారు. నేను దర్జాపాలు త్రాగినవాణ్ణి కాను, తల్లిపాలతో పెరిగినవాణ్ణి. అంచేత వారి పద్ధతులూ నాకు బాగా అలవడ్డాయి. నాదగ్గర డబ్బులేదు. నీకు వున్నది. నిశ్శబ్దతే వున్నది. కడుపున్నది. నన్నపికెట్ వున్నది. కాని యేమిలాభం? నేను యీ కాలంవాణ్ణి కాదు.

ఎలాక తోడంత ఉద్యోగం యేది దొరికినా చాలనుకున్నాను. నాలుగు రాళ్ళు సంపాదించగలిగితే చాలనుకున్నాను. రోజూ తిరుగుతూనేవున్నాను. సాయంత్రానికి యీ పార్కులోకివచ్చి యీ బెంచీ మీద పడివుంటున్నాను.

రోజూ ఉదయం సాయంత్రం యిక్కడికి మొంతో మందివస్తూ పోతూ వుంటారు. వారిలో పరిచితులున్నారు. అపరిచితులున్నారు. మొన్న ఉదయం నాగూరు కన్పించాడు.

"ఒరేయ్ అబద్ధయ్యా, యేం చేస్తున్నావూ?"

"ఉద్యోగం."

"ఏమి వుద్యోగంరా?"

"నిరుద్యోగం."

"మంచిపని చేశావురా! అసలు ఉద్యోగం యెందుకురా దోపిడీ వుద్యోగం? జీతంచచ్చిన రోజు మాత్రం అ జీతం పూర్తవస్తుందని లాగా కనిపిస్తుంది. తరువాత రోజు రోజుకు తరిగిపోతూ అమావాస్యనాటికి అసలు కన్పించకుండా పోతుంది."

"అది కూడా దొరక్క తస్తున్నారురా మా బోటి వాళ్ళు!"

"వ్యాపారం చేయరా"

"ఏడ్చినట్లేవుంది. చేతిలో పైసాలేకుండా యే వ్యాపారం చేసేదిరా?"

"డబ్బుంటే నీవు చేసేదేమిటోయ్, ఎవడైనా చేస్తాడు. డబ్బులేకుండా చేయాలి. అదేమరి తెలివంటే"

"జేబులు కొట్టడమంటావా?"

"ధ, ధ! జేబులు కొట్టడ మెందుకురా? దర్జాగా కూర్చొని చేసే వ్యాపారాలు చాలా వున్నాయి".

"ఇంతకూ నీవు చేస్తున్న వ్యాపారమేమిటిరా?"

"వైయిన్ లెస్టిల్ వ్యాపారం."

"ఎంత పెట్టుబడి పెట్టావేమిటి?"

"అదంతా ఓ పెద్ద కథరా! ఆ రోజు యెవడో ట్రెయిన్‌లో ప్రయాణం మరచిపోయాడురా."

"మరచిపోతే?"

"అది మనకు సంక్రమించింది."

"సంక్రమించడ మేమిటిరా? ఎవరికో తీసికొని వెళ్ళమని పేర్లో వ్రాసివుంటాడు గూడదూ?"

"అందుకే యీ లోకంలో బ్రతకలేక పోతున్నావు అబద్ధయ్యా!"

"సరే. అందులో యే మాత్రం డబ్బున్నదీ?"

"ఎంతరా, రెండువందలు."

"రెండువందలతో యేమి వ్యాపారం చేస్తున్నావురా?"

"ఆ రెండువందలతో ఒక టౌను లో మకాం పెట్టాను. వైయిన్ లెస్టిల్ సామాను తెచ్చాను. ఈ సామానంతా ఆడవాళ్ళ పదివస్తారనుకో! దీనితో ఒకస్కీము పెట్టాను. పదిరూపాయలు చెల్లించినవాళ్ళకు యిరవై రూపాయల సామాను యిస్తానన్నాను. పదిమంది చెల్లించారు. ఆ పదిమందికీ రెండు వందల రూపాయల సామాను యిచ్చాను. తరువాత ఒక వందమంది పది రూపాయల చొప్పున చెల్లించారు. మొదట సామాను తీసుకున్న పదిమంది వంద రూపాయల చొప్పున చెల్లించారు. ఇదంతా మగవాళ్ళకు తెలియకుండా ఆడవాళ్ళు చేస్తున్నవని. రెండు వేల రూపాయలు చేతికివచ్చాయి. ఆ టౌనులో నుండి జండా పీకాను. అప్పుడు నా పేరు నాగూర్. ఇప్పుడు యీ పట్టణానికి వచ్చాను. ఇక్కడ నా పేరు నాగూర్."

* * *

మొన్న సాయంత్రం నల్లూ వెంక పేళ్ళతో కన్పించాడు.

"నీవంటరా అబద్ధయ్యా, బాగున్నావా?"

"ఏం బాగులేనా?"

"అదేమిటిరోయ్? అలా ముఖం వ్రేలాడేశావ్?"

"ఏం చేసేదిరా? తిరిగి తిరిగి కాళ్ళు కండెలు కట్టాయి. ఉద్యోగమే దొరకలేదు."

"ఉద్యోగం ఎందుకురా పాడు వుద్యోగం? ఈ వుద్యోగాలు చేసేవాళ్ళను చూస్తూనే వున్నావుగా? వెనక యెవరో చెప్పినట్లు యీ వుద్యోగపు జీవితం వచ్చిన మొదటివారంలో పెద్దబడివాడుగా వుంటాడు. రెండవ వారంలో సోవలిస్టులవుతాడు. మూడవ వారంలో కమ్యూనిస్టులవుతాడు. నాలుగవ వారంలో డబ్బులయిపోయి కెపిటలిస్టు లవుతాడు. ఇంట్లో పెళ్ళాన్నీ పిల్లల్నీ బాధపడుతుంటాడు."

"మరి నీవు యేం చేస్తున్నావురా?"

"వ్యాపారం."

"ఏమి వ్యాపారం రోయ్?"

"పనిమా వ్యాపారం."

"అంటే?"

"ఇప్పుడు నేను 'మనవత్తి నిశ్చయ్య'కు మాపేజిన్నీ, ఇప్పుడు నా పేరు నలుగు వెంకటేశ్వర్లు కాదు. ఎన్. వి. ఱ"

"ఎలా దొరికిందిరా యీ వుద్యోగం?"

"ఉద్యోగం కాదురా వ్యాపారం."

"పోనీ అదేలే! యేమి సంపాదించావు?"

"ఇప్పుడు జనంలో పనిమా పని బాగా వుందిరా! పనిమాలో పేపాలు యిస్తాననే సరికి ఆడవాళ్ళూ మగవాళ్ళూ యెంతో మంది యెగబడ్డారు. ఒకరి సంగతి ఒకరికి తెలియకుండా ఒక్కొక్కళ్ళనే నుదాసుకు చేర్చి వాళ్ళే తెచ్చిన డబ్బు కాస్తా వసూలు చేసి వాళ్ళే పనిమా టికెట్లు కొనిపెట్టి యింటికి వచ్చేసి వాళ్ళే. ఆకరాళ్ళయితే యింటికి వెళ్ళడానికి మొంచి వెల్లక అక్కడనే పడుకుని వృత్తికి పాల్పడేవాళ్ళు. ఆ వృత్తిలోకూడా అధికారులలో ఇబ్బందిలేకుండా అనుకుంటూ కమిషన్ కొడుతూవుండేవాణ్ణి. ఇలా ఎంతో డబ్బు సంపాదిస్తున్నాను. ఒకచోట పాతికవేలే ఎంతో చోటుకు వేసుకుంటున్నాను. ఈ బొమ్మలు గూడా యేమైనా పిట్టలు దొరుకుతాయేమోనని వేసుకుంటున్నాను."

* * *

నిన్న పురయం శంకరయ్య కన్పించాడు.

"ఏంచేస్తున్నావూ అబద్ధయ్యా?"

"ఏమీలేదురా. వస్తుతం రోడ్లుపొయ్తున్నాను. ఏదయినా ఉద్యోగం దొరుకుతుందేమోనని తిరుగుతున్నాను."

"ఉద్యోగం ఎందుకురా నన్నానీ, వ్యాపారంచేయరా."

"నీవు యేం వ్యాపారం చేస్తున్నావురా?"

"లాటరీ వ్యాపారం. ఓ పెద్ద లాటరీ కంపెనికి యేజంటుగా వున్నాను. నన్నే రాష్ట్రాలు తిరిగి టికెట్లు అమ్ముతూ వుంటాను. కంపెనివాళ్ళు పంపించినటికెట్లు పుస్తకాలు నేను కొన్ని టికెట్లు పుస్తకాలు అచ్చువేయిస్తాను. అవి యిచ్చి కరిపి అమ్ముతుంటాను. హాయిగా కాలక్షేపం చేస్తున్నాను."

"ఇంత మోసమంటరా?"

"ఓరి వెర్రినాయనా, ఇప్పుడు ప్రతివాడూ చేస్తున్న పనేనయి. డాక్టర్లు. యాక్టర్లు, ఇంజనీరూ కంట్రాక్టర్లు, అడికాయలూ, షావుకారులూ, మంత్రులూ, సామంతులూ అందరూ మోసమే చేస్తున్నారు. చెప్పుకంటపెనీ దగ్గరనుంచి పిప్పుల కంపెనీ దాకా పెరుతున్నారు. లమ్ము నిర్మ్రమంటే, గుడు నర్మ్రమంటే లక్షలు. కొట్టేస్తున్నారు. గుడు ఇయిట నడగానే జండా పీకుతున్నారు. ధర్మమూ, లేకుండా మనదేశంనుంచి పారిపోయాయి. ఈ నాస్తిక్యం కాకపోతే మరో రాష్ట్రం, ఈ దేశం కాకపోతే, మరో దేశం! అంతా రాజయమయినా, రాజ బందువులూ! అబద్ధాలను అమ్ముతుంటున్నారు. జీవాన్ని కొనుక్కుంటున్నారు."

విన్న సాయంత్రం జోగారావు కన్పించాడు.

"ఒరేయ్ జోగారావ్, ఇంత మారిపోయావేమిటిరా?"

ఈ రోజుల్లో మారితేనేరా మార్గం దొరికేది! సరేగాని యేం చేస్తున్నావురా?"

"చేయడానికి నాకేమీ మార్గం దొరకలేదురా?

వుద్యోగమేదయినా..."

"వుద్యోగం, వుద్యోగం! ఎందుకురా వుద్యోగం? వ్యాపారం చేయరా, కుబేరుడవై పోతావు."

"నీవు యేంవ్యాపారం చేస్తున్నావేమిటి?"

"టాయిక్కుల వ్యాపారం."

"ఎలా తయారుచేస్తున్నావురా?"

"ఎలాగేమిటిరా? అరంతి. ద్రాక్ష బాటిల్సు తెస్తాను, ఒక్కొక్క బాటిల్‌మీదు రూపాయలన వస్తుంది.

ఒక బాటిల్‌ను నాలుగు టానిక్ సీసాల్లో పోస్తాను. అందులో అల్కహాల్ కలుపుతాను. 'సత్త కుదిరితే' అని లేబిల్సు అంటిస్తాను. ఒక్కొక్క బాటిల్ సీసా పదిరూపాయలకు అమ్ముతాను. మీరు రూపాయలు పెట్టుకోకో నంబరేమో అయిపోతుంది. ఆ లెక్కన యెంత సంపాదించ వచ్చో చూసుకో! మన దేశంలో ప్రజలు యిలా దాలా అమాయకత్వంలో వున్నారు. ఒకరికి ఒక వంద మందయినా నిర్విరాళ్ళు కొనుకుంటారు. ఒకసారి కొన్నవాడు మరోసారి కొనవడనిన అవసరమే వుండదు. ఎంతదూరా అడ్వర్టైజ్ చేస్తే అంతదూరా అమ్ముకోవచ్చు సాధారణమైన అల్కహాల్ కలుపుకుంటే. పాలకన్న పోతే మరోపేరు, మరోవ్యాపారం!"

* * *

ఉదయం జోగారావు కన్పించాడు.

"ఏరా అబద్ధయ్యా! యేక్కడైనా ఉద్యోగం దొరికిందా?"

"లేదురా. తిరిగి తిరిగి కల్పాణం తోశ. కాచ్చింది."

"ఉద్యోగం ఎందుకురా, వెధవఉద్యోగం. వ్యాపారంచేయరా, హాయిగా బ్రతకొచ్చు."

"నీవు చేస్తున్న వ్యాపారం యేమిటిరా?"

"నేను దందం ప్రోత్సహిస్తాను. నాలుగు హోటళ్ళు మా వున్నవాడు తిరగేశాను. ద్రావకాలు కొంటాను, మాంసం కొంటాను, భారీ సీసాలు కొంటాను ఆసీసాల్లో ద్రావకం పోసి మాంసం కలుపుతాను. లేదన్న అచ్చు వేయించి ఆ సీసాలకు అతికిస్తాను మా ప్రోత్సాహ్యకమీద పేపరు మందుగా పేపర్లో ఎడ్వర్టైజ్ చేస్తాను. నేను ఓ పెద్ద దాతనని ప్రకటిస్తాను. నా పేరు చివర ఇంగ్లీషులో నాలుగు పాదాలు అతికించి తగిలిస్తాను ఆదొక పెద్దగ్రీ అనుకుంటాడు. నా ఫోటో కూడా పేపర్లో వేయిస్తాను. ఇలా మందుకు అమ్ముతాను. అదుపైన్నంచేస్తాను నాన్నిమంతా టూర్ చేస్తాను. అప్పుడప్పుడు పేపరూనా మాసుతూ వుంటాను. ఇప్పుడు జోగారావు, మరోకప్పుడు మోగారావు, మరొకప్పుడు యస్. యస్. రావు ఇలా నా యస్ యస్. రావుగారు ప్రసిద్ధి చెందిన డాక్టరూ, ప్రఖ్యాతిగాంచిన నాడీ నిపుణుడూ. పలానా పలానా టౌనుల్లో పలానా పలానా హోటళ్ళలో, పలానా పలానా తేదీలందు మకాం చేస్తారని టూరిస్ట్ ప్రోగ్రాం పత్రికల్లో ప్రకటిస్తాను. కన్సల్టేషన్ ఫీజు అయిదు రూపాయి అంటాను. మందు ఇచ్చినవి వేరే యిచ్చుకోవాలంటాను. తరువాత వ్యాధులకు మనం వైద్యం చేసేదేలేదు. మన వైద్యం దీర్ఘవ్యాధులకే, ఎంతో కాలంగా నయంకానంత. పెద పెద్ద డాక్టర్లకు సాధ్యం కానంత, మిగిలిపోయిన. ముదిరిపోయిన దీర్ఘవ్యాధులను పోగొడతానంటాను. దీర్ఘవ్యాధుల పోకపోయినా ప్రయత్నమేమి వుంటుంది. కనుపుకొన్ని పోతాయనంటాను. ముట్టుకట్టు నొప్పికి మందిస్తానంటాను. నంతానం నిరోధానికి మందిస్తానంటాను నంతానం కలగడానికి మందిస్తానంటాను. మీ నట్టణంలో జనచేసే తేడికోసం యేమనుకూలమంటాను. నంతానం కలిగితే నంతోషమే. నంతానం కలిగితే మరో వృత్తి. మరో పూట మరో పేపరు. ఈ రాష్ట్రంలో కాకపోతే మరో రాష్ట్రం, మన దేశంలో పొరుగు యే రాష్ట్రంలోనైనా స్థిరపడవచ్చు. వ్యాపారం చేసుకోవచ్చు. వుద్యోగం చూసుకోవచ్చు. ఆ హక్కు మనకుంది, అని మన రాజ్యాంగమే యిచ్చింది. అయితే యీ పద్ధతి తరానికాక్షణ అక్కడున్న దక్షిణాది వాళ్ళను పిళ్ళగొట్టడానికి ప్రయత్నిస్తున్నారనీ, ఇలా దక్షిణాది వాళ్ళు యిక్కడున్న ఉత్తరాది వాళ్ళను తరిమి వేయడానికి ప్రయత్నిస్తున్నారనీ పత్రికల్లో చూస్తున్నాను. ఈ గోం యెంత కాలం వుంటుందో అర్థంకాక వుంటలేగా లేదేంది. వెంటనే తర్లారి పోతుంది. నేను యీ విధంగా టూర్ చేస్తూ, వైద్యంచేస్తూ, వ్యాపారంచేస్తూ 20 వేలు సంపాదించాను. ఈరోజుల్లో యిరవై వేలు దొరికేనను కట్టి ఎం.బి.బి.ఎస్. సీటుకొనుక్కుంటున్నారు. నేను యే సర్టిఫికెటూ లేకుండా యిలా యిరవై వేలు సంపాదించాను. కాలాలంటే నీవుకూడా నా దగ్గరవున్న కాంపౌండర్లలో ఒకడుగా వుండవచ్చు."

"కాంపౌండరు పని నాకు చేతగాదురా?"

"చేతయ్యేదేమిటి? విజ్ఞం చిన్నాలంటే నాకు వైద్యం చేస్తుకుంటావా?"

* * *

నా తరం తరిగిపోతూవుంది. తూలోకంలో నాలాంటివాళ్ళు మనలేక పోతున్నారు. మనకపోతే బ్రతకలేక పోతున్నారు. ఏదో చేయాలో అర్థంకావడంలేదు నేను బ్రతకాలి. నా తల్లిదండ్రులను బ్రతికించాలి. రకరకాలైన నానాలు నా మనసులో పెడుతూవున్నాయి ఇంతలో ఆ పట్టణం ఒక్కసారిగా మారిపోయినట్లు కనిపించింది. ఎక్కడచూసినా సందే. జనం గుంపులు గుంపులుగా వస్తూ పోతూన్నారు. మున్సిపల్ ఎలెక్షన్సు జరగబోతున్నాయి. ఈరోజు నామినేషన్సు వాపసుచేస్తున్నారట. దాదాపు చేసినవాళ్ళు తిరిగివస్తున్నారు. వస్తూ వస్తూనే యిలక్షన్ ప్రచారానికి ప్రారంభోత్సవం చేస్తున్నారు. ఒకచోట వాస్తవే గాంధీగ్రామ్యా, దాసన్నా పోటీ చేస్తున్నారట ఆ వార్డులో వాళ్ళిద్దరు నామినేషన్లు వేశారట. వారిద్దరి ఎదుట పోటీ చాలా తీవ్రంగావుంటుందట.

ఓ గుంపు పాట్లు ప్రక్కగా వెళ్ళింది. 'ఓటర్ గాంధ్యా!' అని అంటూ వెళ్ళారు. కొంత సేపటికి మరోగుంపు వచ్చింది, 'ఓటర్ దాసయ్యా!' అని కేకవేస్తూవెళ్ళారు. ఓట్ల కోసం గాలం వేస్తున్నారు. ప్రజలు చేపల్లాగా ఆ గాలంలో చిక్కుకుంటున్నారు. వారికి డబ్బు ఎరగా చూపిస్తున్నారు. ఇదేమి ప్రజాస్వామ్యమని అనిపిస్తూవుంటుంది ఇప్పుడు వ్యక్తులు ఓటర్ల లిస్టు తీసుకొస్తున్నారు.

"మీరక్కడ వున్నారని తోచినాయనుడు చెప్పాను. మీరక్కడ తప్పకుండా రోజూ మీ పేరుమీద యీ ఓటర్ల జాబితాలో చేరింది. మీరు ఒకచోట వార్డులో ఓటున్నది. మీ ఓటు గాలమ్యగారికే యివ్వండి. నాలుగైదు వందల డబ్బుగూడా యిస్తాను."

మా వూరు ఎంపాయి యెలెక్షన్సుకు రెండువందలు యిస్తామన్నారు. అయినా మా అమ్మా నాన్నా ఓట్లు అమ్మకోలేదు. ఇప్పుడు నాకు ఓటు కు నాలుగువందలు యిస్తే మాత్రం నేను ఓటు అమ్ముకోవడం న్యాయమా? "ఛీ. ఛీ. నేను ఓటును అమ్మకోను. నా యిష్టంవచ్చిన వాళ్ళకు యిస్తాను. లేకపోతే మానేసుకుంటాను" అన్నాను. కొంతసేపు అతిమిలాడి గాలమ్య మనుషులు వెళ్ళిపోయారు.

వాళ్ళు వెళ్ళిపోయిన తరువాత హుషారుగా ఒక ఆలోచన నా మనస్సులో తళుక్కున మెరిసింది. ఏతిగానూ, విజ్ఞాతికిగానూ బ్రతకాలనుకుంటే బ్రతకలేకపోతున్నాను. కాలం మారింది. అంతా మారిపోతున్నారు. అంతా కల్తీయే. ఏతికా కల్తి. నేరాలు కల్తి! కుచేలుడు కుచేలుడవుతున్నాడు. కుచేలుడు కుచేలుడవుతున్నాడు. నారదకాలం మళ్ళాలా చేస్తూ, నారదుడు మళ్ళీగా బ్రతకుతున్నాడు. నల్లూ వెంకటేశ్వర్లు ఎస్. వి. ఱ. గా మారి ఏమీలా ఏర్పాటు వుపయోగించుకొని పేజీ సంపాదిస్తున్నాడు. కంకరయ్య లాటరీ వ్యాపారం చేస్తూ ఆకారం సగరుకు చేరుకో పోతున్నాడు. జోగారావు చేస్తున్న టానిక్కుల వ్యాపారం జోరుగా సాగిపోతున్నది. జోగారావు నాడీ నిపుణుడై రకరకాల రోగాలు నయమవుతున్నాయి. నేనూ మారతాను. మారి తీరతాను. కాంపౌండేజ్ కన్నిచ్చి ఓట్లు కొనుక్కొంటున్నాను. ఓటర్లు ఒకరి దగ్గరా డబ్బు తీసుకొని మరొకరికి ఓట్లు వేస్తున్నారు. రెండు పార్టీల దగ్గరా డబ్బు తీసుకుంటున్నారు కొందరు. మీరు ఓట్లిచ్చినా వరే యివ్వకపోయినా వరే మా దగ్గర కూడా డబ్బుతీసుకోవలందని మొరపెడుతూ వస్తుంటారు. ఓటర్ల చేతికి డబ్బు పెట్టి పోతున్నారు. ఓటర్లు తికమక పడుతున్నారు. ఇది యెలెక్షనుగానేలేదు. ఇది కూడా ఒక వ్యాపారంలాగానే కన్పిస్తున్నది. ఈ పోటీలో బాగా డబ్బు విరజిమ్మినవాడు గెలుస్తున్నాడు. కాంపౌండేజ్ ఓటర్లను మోసం చేస్తున్నారు. ఓటర్లు కాంపౌండేజ్‌ను మోసం చేస్తున్నారు. ప్రజలు ప్రజల్ని మోసగిస్తున్నారు. ప్రజలు ప్రజల్ని మోసిస్తున్నారు. అంతా మోసం! అంతా మోసం! నేను వస్తేమాత్రం ఏమిటి మోసం?

నేనుకూడా ఓట్ల వ్యాపారం చేస్తాను. నోట్ల వ్యాపారం చేస్తాను. గవర్నరు జోగారావును వెంటబెట్టుకుని వెళ్ళి నామినేషన్ దాఖలు చేశాను. ఒకచోట వార్డులో నేను కూడా పోటీ చేస్తున్నానని ప్రకటించాను. నాగూరూ, ఎస్. వి. ఱ. కంకరయ్యా, జోగారావూ, జోగారావూనన్ను బలపరిచారు. వెంటనే వారి మిత్రబృందాన్ని పోలీసులూ, 'ఓట్ వర్ అబద్ధయ్యా' అని కేకలు వేయించారు. ఈ కేకల మధ్య మాటమాటాగా నేను మాగాను. అయితే నోరు యెరవు మనుషులు కూడా తెలియకుండా వస్తుంటారు. మీ తమీద నేను కూడా నోట్ల ఓట్లు తెచ్చుకోగలనని అనుకుంటున్నారు.

ఆ నిమిషం బెంచీమీద నిద్రపోకూడదు కూడా యెవరో వచ్చి నిద్రలేపారు. "అబద్ధయ్యా, నేను గాలయ్యను. నాకూ, దాసన్నకూ పోటీలా తీవ్రంగా వుంటుంది నేను గెలిస్తే వైస్ చైర్మన్ అవుతాను. నీవు యాభై ఓట్లు చీల్చగా నాగెలుపు అనుమానంగా అవుతుంది. నీవు నిలబడు యిస్తాను. నీ నామినేషను ఉపసంహరించుకో! నీ ఓటర్లను నేను త్రిప్పుకుంటాను." అన్నాడు.

ఆ పోటు చూడగానే కళ్ళు తిరిగేటట్లయింది నడవలేనాను. నడిపేశా దాచుకున్నాను.

ఆ తరువాత నిద్రపట్టనివాడు కొంత సేపటికి మరో యెవరో వచ్చారు. "అబద్ధయ్యా! నీవు వాపసుకు. ఈ గొడవ నీకెందుకు కన్నా. నీవు ఓట్లు చీల్చుకుంటే నేను నెగ్గడంతప్పదు నేను గెలిస్తే వైస్ చైర్మన్ అయ్యే అవకాశం వుంది. నడిపేశా వేలు యిస్తాను. నీ నామినేషన్ ఉపసంహరించుకో నీ ఓటు నాకు వేయించు